క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

స్టేషన్ మహబూబ్‌నగర్: డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిపో పరిధిలోని ఆర్టీసీ సమస్యలను ప్రయాణికులు సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు 9959226286 నంబర్‌కు తెలియజేయాలని ఆమె కోరారు.

నేడు పగిడ్యాల్‌లో సివిల్‌రైట్స్ డే

గండేడ్: మండల పరిధిలోని పగిడ్యాల్‌లో బుధవారం సివిల్‌రైట్స్‌డే నిర్వహించనున్నట్లు తహసీల్దార్ నాగలక్ష్మి తెలిపారు. ఉదయం 10.30 గంటలకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. మహమ్మదాబాద్ ఎస్‌ఐ సురేష్‌తో పాటు పలువురు అధికారులు హాజరవుతారని తెలిపారు.

అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

జడ్చర్ల టౌన్: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు కృషిచేయాలని నోడల్ అధికారి జగదీశ్ పిలుపునిచ్చారు. మంగళవారం గంగాపురం జెడ్పీహైస్కూల్‌లో.. కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ప్రతి నెల 26వతేది వరకు తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. ప్రతిరోజు విద్యార్థులతో లైబ్రరీ పుస్తకాలు ఇచ్చి చదివించాలన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం అనంతప్ప పాల్గొన్నారు.

ఎస్‌ఐకి సన్మానం



అడ్డాకుల: ఎస్‌ఐ మాధవరెడ్డి బదిలీ కావడంతో మంగళవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద ఆయనను ఘనంగా సన్మానించారు. శాలువా, పూలమాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. కాగా ఆయన కల్వకుర్తికి బదిలీ అయ్యారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మంజుల, ఎంపీటీసీ శకుంతల, నాయకులు భీమన్నయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, హన్మంతునాయక్ ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక



చిన్నచింతకుంట: టీఎస్ యూటీఎఫ్ మండల నూతన కమిటీని జిల్లా అధ్యక్షులు ఉమా దేవి, కోశాధికారి వి.భాస్కర్ ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జయంతి, ప్రధాన కార్యదర్శిగా గోపాల్, ఉపాధ్యక్షులుగా రవీంద్రప్ప, అరుణ, కోశాధికారిగా శ్రీనివాసులు, కార్యదర్శులుగా బి శ్రీనివాస్, బి.రాఘవేందర్, స్వాతి, రాజేశ్వరీ ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

నేడు సమావేశం

గండేడ్: మండల పరిధిలోని ఎంపీటీసీలకు బుధవారం బీపీడీపీపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకర్‌నాయక్ తెలిపారు. బ్లాక్ పరిషత్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉదయం 10.30 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం ఉంటుందన్నారు. ఇందులో బ్లాక్ డెవలప్‌మెంట్‌కు గానూ ప్రణాళిక రూపొందించనున్నట్లు వివరించారు. సకాలంలో హాజరు కావాలని కోరారు.

యువత క్రీడలపై దృష్టి సారించాలి



కోయిల్‌కొండ: యువత చదువుతోపాటు క్రీడలపై దృష్టిసారించాలని సూరారం సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని భాను జాతీయస్థాయి స్కూల్స్‌గేమ్స్ అండర్-14 సాఫ్ట్ బాల్ టోర్నమెంటుకు ఎంపికైన సందర్భంగా ఘనంగా సన్మానించారు. పీఈటీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రవినాయక్ అన్నారు. మంగళవారం తన చాంబర్‌లో తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సర్పంచుల పదవీ కాలం ముగుస్తున్నందున కార్యదర్శులు పూర్తి అప్రమత్తతతో పని చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి వెంకట్‌స్వామి, ఉపాధ్యక్షుడు జంగీర్, కోశాధికారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో నివాళి అర్పిస్తున్న నాయకులు



జిల్లా కేంద్రంలోని నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

త్యాగధనులను మరువలేం

మహబూబ్‌నగర్ న్యూటౌన్: దేశం కోసం ప్రాణాలను అర్పించిన త్యాగధనులను మరువలేమని కలెక్టర్ జి. రవి నాయక్ అన్నారు. అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో కార్యక్రమంలో పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహనీయుల అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఉందన్నారు. డీఈఓ రవీందర్, ఐఅండ్‌పీఆర్ ఏడీ యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్: స్వాతంత్య్ర సమరయోధులకు జెడ్పీసీఈఓ జ్యోతి నివాళి అర్పించారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమెతో పాటు.. ఎంపీడీఓ కృష్ణారావు, ఎంపీఓ విజయ కుమారి తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్ మహబూబ్‌నగర్: గాంధీ చూపిన మార్గంలో పయనిద్దామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం క్లాక్‌టవర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత, మాజీ అధ్యక్షులు బెక్కరి అనిత, మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: పట్టణంలో ఆర్యవైశ్యసంఘాలు, కుల సంఘాలు, విద్యార్థులు ఘన నివాళి అర్పించారు. మేడిశెట్టి రామకృష్ణ, లక్ష్మయ్య, రాంమోహన్, కొత్రమధు, దాచేపల్లి చంద్రయ్య, ఆలంపల్లి మనోహర్, ముచ్చర్ల జంగయ్యలు పాల్గొన్నారు. బూర్గుపల్లిలో బీసీసేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



గాంధీజీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కలెక్టర్ రవినాయక్

నవాబుపేట: మండల కేంద్రంలో సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నర్సింహులు, నాగభుషణం, సర్పంచ్ గోపాల్‌గౌడ్, వెంకటేశ్వరప్ప, విజయ్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు గాంధీ వర్ధంతి నిర్వహించారు. విజయమోహన్ రెడ్డి, కిషన్‌రావు, సయ్యద్‌షఫీ, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, శరత్‌కుమార్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బంగారయ్య, శ్రీనివాసులు, రాములు తదితరులు ఉన్నారు.

మిడ్జిల్: మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎంపీటీసీ గౌస్, నాయకులు ఉస్మాన్, పర్వతాలు, సత్యంగుప్త, మూర్తి, విజయ్, నర్సింహులు, నాగేశ్వర్, యాదగిరి , పురుషోత్తం పాల్గొన్నారు.



నవాబుపేటలో..



బాలానగర్‌లో..



మిడ్జిల్‌లో..

మాజీ చైర్మన్ మాటలు అర్థరహితం



మాట్లాడుతున్న ఆనంద్‌గౌడ్

స్టేషన్ మహబూబ్‌నగర్: ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిపై మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సిములు మాటలు అర్థరహితమని కౌన్సిలర్ ఆనంద్‌గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కుల, మతాలకతీతంగా ప్రజలు యెన్నంను గెలిపించారన్నారు. అలాంటి వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు తగవన్నారు. బీసీలు అంటూ ఇప్పుడు మాట్లాడుతున్నారని, కుల, మతాల మధ్య చిచ్చుపెట్టింది వారేనని ఆరోపించారు. కౌన్సిలర్లను మాజీ మంత్రి ఇబ్బంది పెట్టిన విషయాన్ని మరిచిపోకూడదన్నారు. పట్టణ ప్రజలకు అంతా తెలుసన్నారు. ఎంతమంది కాంట్రాక్టర్ల వద్ద ఎన్ని డబ్బులు తీసుకున్నారో బయటపెట్టాలా? అని సవాల్ విసిరారు. మరో కౌన్సిలర్ షబ్బీర్ మాట్లాడుతూ పదవి పోవడంతో నర్సిములు విచక్షణ కోల్పోయి మాట్లాడుతున్నారని విమర్శించారు. వార్డుల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, అభివృద్ధి పనుల కోసం ఎన్నిసార్లు వచ్చినా కేవలం సంతకాలకే పరిమితం చేశారని అన్నారు. ప్రధాన రహదారిని అభివృద్ధి చేశామంటూ ప్రజలను మభ్యపెట్టారని ఆరోపించారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ తమకు డబుల్‌బెడ్‌రూంలు ఇచ్చారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు గోవిందు, మోతీలాల్, ఎండి.మునీర్, షేక్ ఉమర్, జె.నర్సిములు, నాయకులు ఖాజాపాష, మోసీన్, హన్మంతు, రాశెద్‌ఖాన్, అంజద్, లక్ష్మణ్‌నాయక్, పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారి మరమ్మతు

భూత్పూర్: గోప్లాపూర్ వద్ద మంగళవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో రహదారికి మరమ్మతు చేపట్టారు. గతంలో పనులు చేపడుతుండగా రైతులు తమ భూమిలో రోడ్డు వేశారని, రహదారి పనులు చేపట్టరాదని.. హైకోర్టు నుంచి ఉత్తర్వులు తెచ్చుకోవడంతో అప్పట్లో గోప్లాపూర్ వద్ద అరకిలోమీటర్ మేర పనులు నిలుపుదల చేశారు. దీంతో మూడేళ్లుగా రోడ్డు గుంతలుగా మారి ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడ్డారు. కాగా తాజాగా మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి చొరవ తీసుకొని సొంత ఖర్చులతో మంగళవారం గుంతలు పూడ్చివేయించారు. మాజీ ఎంపీటీసీ లాలూనాయక్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యలో తారకమంత్ర హోమం

- పాల్గొన్న జిల్లా వేదపండితులు



స్టేషన్ మహబూబ్‌నగర్: అయోధ్య క్షేత్రంలో మండలోత్సవ కార్యక్రమంలో భాగంగా తారకమంత్ర హోమం వైభవంగా సాగుతోంది. కాగా హోమంలో జిల్లాకు చెందిన 30 మంది వేద పండితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విశేష సూక్తపారాయణం, మంత్రానుష్టానములు, పల్లకీసేవ మహోత్సవం తదితరాలు సాగుతున్నట్లు వివరించారు.

రేణుక ఎల్లమ్మకు ప్రత్యేకపూజలు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 24వ రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం అన్నదానం చేశారు. ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా భక్తులు గోపాల్‌గౌడ్, మధుగౌడ్, ప్రభాకర్ గౌడ్, జగన్‌గౌడ్, వార్డుకౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోనెల రాధాకృష్ణ, శ్రీనివాసులు, శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కళాశాల సందర్శన

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా యూనైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల సౌకర్యార్థం డ్యూయల్ డెస్కులు, బెంచ్‌లను సమకూరుస్తామని వివరించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

విరాళాల అందజేత

దేవరకద్ర: కోయిల్‌సాగర్ గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయం ముందు భాగంలో రేకుల షెడ్డు నిర్మాణానికి మంగళవారం పలువురు విరాళాలు అందజేశారు. జీకేఆర్ ఫౌండేషన్ చైర్మన్ కోన రాజశేఖర్ రూ.5121, మాజీ సర్పంచ్ వెంకటయ్య రూ. 2116 అందజేశారు. ఓబీసీ మండల అధ్యక్షుడు గోపాల్, ఉప సర్పంచ్ మైబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలమూరులో విద్యుత్ అంతరాయం

- హన్వాడ, కోయిల్‌కొండ మండలాల్లోనూ..
- మరమ్మతు పనులతో 5 గంటల పాటు నిలిచిన సరఫరా
- ఇబ్బందులు పడ్డ వినియోగదారులు



మెట్టుగడ్డలో పనులు చేపట్టిన సిబ్బంది

జెడ్పీసెంటర్ (మహబూబ్‌నగర్): జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై ఉన్న 132 కేవీ విద్యుత్ లైన్‌ను మరమ్మతు పనులను మంగళవారం విద్యుత్‌శాఖ అధికారులు చేపట్టారు. దీంతో ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాక మహబూబ్‌నగర్ పట్టణం మొత్తంతో పాటు హన్వాడ మండలం, కోయిల్‌కొండ మండలం మొత్తం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఉదయం సమయంలో కావడంతో వినియోగదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ఉద్యోగులు, వ్యాపారస్తులు, వివిధ రకాల పనులు చేసుకునే వారు అవస్థలు ఎదుర్కొన్నారు. కాగా పనుల్లో భాగంగా సిబ్బంది పట్టణంలోని న్యూటౌన్ చౌరస్తాలో పాతస్తంభాలకు ఉన్న విద్యుత్ లైన్‌ను మార్చారు. పనులు జరుగుతున్న క్రమంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. కాగా అంతరాయాన్ని గమనించి ప్రజలు సహకరించాలని పట్టణ ఏడీ అనంతయ్య, డీఈ శివరామ్ కోరారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ



విచారణ చేపడుతున్న ఎంపీఓ నజీర్‌హైమద్

కోయిల్‌కొండ: కేశ్వాపూర్ సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై మంగళవారం విచారణ జరిపినట్లు ఎంపీఓ నజీర్‌హైమద్ తెలిపారు. ఉపసర్పంచ్ రవీందర్, వార్డుమెంబర్‌లు వడెన్న, నరేష్, రవీందర్, శశికళ, లక్ష్మమ్మ గ్రామంలోని చేపల చెరువును వేలం పాటలో రూ. 50వేలకు అమ్ముకున్నారని, మరుగుదొడ్ల బిల్లుల కోసం 163 మంది లబ్ధిదారులతో రూ. 900 చొప్పున వసూలు చేశారని.. వాటిని దుర్వినియోగం చేశారని మండల పరిషత్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. విషయంపై విచారణ చేపట్టగా సర్పంచ్ మొగులయ్య నిధులను గ్రామంలోని బొడ్రాయి ఉత్సవాలకు, సిమెంట్‌కుర్చీలకు, కరెంట్ పోల్స్‌కు వినియోగించినట్లు పేర్కొన్నాడని అధికారులు తెలిపారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతున్నట్లు ఎంపీఓ వివరించారు.

ఐసీడీఎస్ నిర్వీర్యం తగదు



మహబూబ్‌నగర్ రూరల్: బీజేపీ ప్రభుత్వం ఐసీడీఎస్‌ను ప్రైవేటీకరించడానికి బడ్జెట్ తగ్గించి క్రమంగా నిర్వీర్యపరుస్తోందని.. ఇలాంటి చర్యలు తగవని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు కురుమూర్తి అన్నారు. మంగళవారం మెట్టుగడ్డ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు ప్రాంగణంలో యూనియన్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. పదేళ్ల కాలంలో ఒక్క సమస్య కూడా పరిష్కరించలేదన్నారు. కేంద్రం విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చినట్లు వివరించారు. వ్యతిరేక విధానాలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పరచాలని అన్నారు. సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, సరోజ, నారాయణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

‘మూడోసారి’ మండల సభ వాయిదా

అడ్డాకుల: మండల సర్వసభ్య సమావేశం ముచ్చటగా మూడోసారి వాయిదా పడింది. ఇప్పటికే రెండు సార్లు సభ వాయిదా పడగా మంగళవారం మూడోసారి జరగడం గమనార్హం. ఈనెల 24న రెండోసారి ఎంపీటీసీల కోరం లేకపోవడంతో సభను ఎంపీడీఓ మంజుల వాయిదా వేశారు. అదే రోజు 30న మండల సభను నిర్వహించాలని నిర్ణయించారు. అయితే మంగళవారం సభకు ఎంపీటీసీలు హాజరైనా ఎంపీడీఓ మంజుల రాచాలలో జరిగిన హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభ కార్యక్రమంలో ఉండటంతో వారు గంటకు పైగా వేచి చూసి వెళ్లిపోయారు. సర్పంచులకు ఇదే చివరి సభ కావడంతో వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా సభ వాయిదా పడటంతో సర్పంచులు కొంత అసహనానికి గురయ్యారు. చేసిన పనులకు బిల్లులు రానందున తమ సమస్యలను సభకు వచ్చే ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డికి విన్నవించాలని సర్పంచులు భావించినా అవకాశం లేకపోవడంతో నిరుత్సాహానికి లోనయ్యారు. మరోసారి సభను ఎప్పుడు నిర్వహిస్తారన్నది అధికారులు వెల్లడించలేదు.

టైర్లు పేలి సిమెంట్ లారీ బోల్తా

చిన్నచింతకుంట: టైర్లు పేలి సిమెంట్ లారీ బోల్తాపడిన ఘటన తిరుమలాపురం సమీపంలో మంగళవారం చోటు చేసుకుంది. డ్రైవర్ శ్రీనివాసులు కథనం ప్రకారం.. మరికల్ మండలానికి చెందిన లారీలో కర్ణాటక లోని షేడం నుంచి సిమెంట్ లోడు గద్వాలకు తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలోనే లారీ ముందు, వెనుక టైర్లు పేలి బోల్తాపడింది. కాగా ఘటన జరిగిన చోట మలుపు ఉండడంతో అదుపుతప్పి పడి ఉండొచ్చని స్థానికులు తెలిపారు. ఘటనలో డ్రైవర్ శ్రీనివాసులుకు స్వల్ప గాయాలు అయ్యాయి.

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని వినతి



అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలో ఆధార్ కేంద్రం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని వెంటనే ఏర్పాటు చేయాలని మంగళవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావుకు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్‌రెడ్డి, అంజన్‌రెడ్డి, ఆదిహన్మంతరెడ్డి, ఫారూఖ్‌లు వినతి పత్రం అందజేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలని కోరారు.

ఆర్టీసీ అధికారులకు..

దేవరకద్ర బస్టాండ్‌లో నెలకొన్న పలు సమస్యలపై ఆర్‌ఎమ్ కార్యాలయంలో అధికారులకు నాయకులు వినతి పత్రం అందజేశారు. బస్సులు బస్టాండ్‌లోకి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్య, వైద్యానికి ప్రాధాన్యం

- ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి
- రాచాలలో హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభం



సబ్‌సెంటర్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

అడ్డాకుల: రాష్ట్రంలో నిరుపేదల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను అందజేస్తూ మరోవైపు విద్య, వైద్యానికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. రాచాలలో నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్‌ను మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వైద్య, వైద్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. పేదలను వైద్యాన్ని మరింత చేరువ చేసే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పొన్నకల్ గ్రామానికి చెందిన సునీత (మహిళా రైతు) చనిపోవడంతో రైతుబీమా ద్వారా వచ్చిన రూ.5లక్షల చెక్కును ఆమె కుమార్తె అఖిలకు ఎమ్మెల్యే అందజేశారు. అడ్డాకులకు చెందిన చిన్న కాశన్నకు వైద్య సాయం కోసం సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.25లక్షల ఎల్‌ఓసీని కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతకుముందు నారాయణరావు కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. కార్యక్రమంలో రాచాల సర్పంచ్ పాశం తిరుపతయ్య, వైస్ ఎంపీపీ రాధిక, మెడికల్ ఆఫీసర్ షబానా, పార్టీ మండలాధ్యక్షుడు తోట శ్రీహరి, నాయకులు జగదీశ్వర్, నాగిరెడ్డి, విజయ మోహన్‌రెడ్డి, నర్సిములు, బొక్క శ్రీనివాసులు, రామ్ ప్రశాంత్ రెడ్డి, నరహరి, జగన్నాథం, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

దేవరకద్ర: పది పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి ప్రత్యేకంగా అవగాహన తరగతులు త్వరలో అన్ని పాఠశాలల్లో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం గూరకొండ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్‌ను, పల్లెదవాఖానాను ప్రారంభించి మాట్లాడారు. అవగాహన తరగతుల నిర్వహణపై త్వరలో హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించి ప్రణాళిక రూపొందిస్తామని వివరించారు. ప్రతి మండలానికి ఒక అంతర్జాతీయ పాఠశాలను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో సీఎం ఉన్నారని విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పదేళ్లుగా ప్రజల సొమ్మును దోచుకున్నారు....

బీఆర్‌ఎస్ నాయకులు పదేళ్లుగా ప్రజల సొమ్మును దోచుకున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజలు బుద్ధిచెప్పినా అహంకార ధోరణి వీడడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ వారు ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, సర్పంచ్ గోవిందు, నాయకులు లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజల్‌రెడ్డి, భారతిరెడ్డి, అంజన్‌రెడ్డి, ఉసేనప్ప పాల్గొన్నారు.

పంచాయతీ పాలకవర్గానికి సన్మానం



పాలకవర్గంతో గ్రామస్తులు



వింజామూర్‌లో..

గండేడ్: మండల పరిధిలోని కొంరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, వార్డు మెంబర్లను పదవీ కాలం పూర్తి అవుతున్న నేపథ్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు తనపై ఎంతో నమ్మకం ఉంచి గెలిపించారని అన్నారు. వారి నమ్మకం వమ్ము చేయకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లామని అన్నారు. ఎంపీటీసీ రాధమ్మ, మాజీ సర్పంచ్, మాజీ ఉపసర్పంచ్‌లు బాలకిష్టయ్య, వెంకటయ్య, బీజేపీ నాయకుడు కొత్త కృష్ణయ్య, రాజు, శాఖ వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు సత్కారం..

కోయిల్‌కొండ: మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులకు మంగళవారం వింజామూర్‌లో మాజీ సర్పంచ్ కుమ్మరిరాములు ఘనంగా సన్మానించారు. సర్పంచుల పదవీకాలం ముగుస్తుండడంతో కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి చేయాలి



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

నవాబుపేట: క్షయ నిర్మూలనకు అందరూ కృషిచేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ నవీన్‌చంద్ర అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో వైద్య సిబ్బందితో కలిసి క్షయ నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. వ్యాధిపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. ప్రధానంగా పరిశుభ్రతతో క్షయ రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, వైద్య సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. పేట సర్పంచ్ గోపాల్‌గౌడ్, వైద్య సిబ్బంది శరభలింగం, అవినాష్, ఐసీడీఎస్ సిబ్బందితో పాటు అయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

మహమ్మదాబాద్: క్షయ విస్తరించకుండా తగిన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారి రహమత్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిబిరం నిర్వహించారు. అత్యాధునిక డిజిటల్ ఎక్స్‌రే ద్వారా, తెమడ పరీక్షలద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్‌వైజర్లు రాంనాథ్, రాఘవేందర్, ఐసీఎంఆర్ టీం సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన అవసరం



గాధిర్యాల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న గ్రామస్తులు

మహమ్మదాబాద్: కుష్టుపై ప్రజలు అవగాహన కలిగి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని గాధిర్యాల్ ఉపసర్పంచ్ రామకృష్ణ, కార్యదర్శి హాజీ పేర్కొన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఏఎన్‌ఎం, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గండేడ్: కుష్టు నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గండేడ్ మెడికల్ ఆఫీసర్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. వికసిత్ భారత్‌లో భాగంగా మంగళవారం ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రతిజ్ఞలు చేశారు. సర్పంచ్ చంద్రకళ, సీహెచ్‌ఓ రాములు, పంచాయతీ కార్యదర్శి శశికళ తదితరులు పాల్గొన్నారు.